విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 26 అక్టోబర్ 2024 8 పేజీలు

రేషన్ దందా

- యథేచ్ఛగా రేషన్ బియ్యం అక్రమ రవాణా
- కాసులు కురిపిస్తోన్న బియ్యం
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రేషన్ బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది, మామూళ్ల మత్తులో పడి అధికారులు ఈ దందావైపు కన్నెత్తి చూడటం మానేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గం మొత్తం మీద ప్రతి నెలా రూ.కోటికి పైగానే అక్రమార్కులు ఆర్జిస్తున్నట్లు తెలుస్తోంది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వ మద్దతుదారులు వారికి తెలిసిన వ్యాపారులు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.

నెల్లూరు, కాకినాడ పోర్టులకు తరలింపు : మిల్లర్లు వాటిని పాలిష్ చేసి నెల్లూరు, కాకినాడ పోర్టుల ద్వారా, కర్ణాటక నుంచి ఇతర ప్రాంతాలకు మళ్లించి సొమ్ము చేసుకుంటున్నారు. వినియోగదారుల నుంచి కిలోల వంతున కొనుగోలు చేసే చిరు వ్యాపారులు వందలమంది ఉండగా వీరికి నెలకు మొత్తం మీద రూ.20 లక్షల దాకా మిగులుతోంది. చిరువ్యాపారుల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసే బడా వ్యాపారులకు నెలకు రూ.35 లక్షల వరకు మిగులుతున్నట్లు తెలిసింది. ఈ బడా వ్యాపారుల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసే మిల్లర్లకు రూ.40 లక్షల వరకు మిగులుతున్నట్లు అంచనా. అంటే సుమారు నెలకు కోటి రూపాయల మేర అన్ని విభాగాల బోనూ, వ్యాపారులకు రేషన్ బియ్యం ద్వారా ఆదాయం లభిస్తున్నట్లు కనిపిస్తుంది. గత వైసీపీ హయాంలో రేషన్బియ్యం అక్రమార్కులు ఎక్కువగా కడప జిల్లాకు తరలించి అమ్ముకునేవారు. ప్రభుత్వం మారగానే కడప జిల్లా వ్యాపారులు కొద్దికాలం నుంచి ఈ ప్రాంతంలోని రేషన్ బియ్యం కొనడం ఆపేశారు. ప్రస్తుతం సింగరాయకొండ, నంద్యాల ప్రాంతాలకు చెందిన బడా వ్యాపారులు ఈ ప్రాంతం నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి నెల్లూరు పోర్టుకు తరలిస్తున్నట్లు తెలిసింది.

కిలో రూ.15 వరకు కొనుగోలు : గతంలో రేషన్ బియ్యాన్ని వినియోగదారులు నుంచి కిలో రూ.10, నుంచి రూ.12 వరకు కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం ఆ ధరలు పెరిగాయి. బయట మార్కెట్లో నుంచి బియ్యం, సన్నబియ్యం రేట్లు ఆకా శాన్ని తాకాయి. దీంతో రేషన్ బియ్యానికి కూడా డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం కిలో రేషన్ బియ్యాన్ని రూ.14 నుంచి రూ.15 వరకు వినియోగదారుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇలా కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు కిలో రూ.18 రూపాయల ప్రకారం లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. రూ.196 కొను గోలు చేసిన బియ్యాన్ని మిల్లర్లకు రూ.22 నుంచి రూ.23 వరకు విక్రయిస్తున్నారు.

ఇక్కడే ప్యాకింగ్ : వినియోగదారుల నుంచి వివిధ మార్గాలలో సేకరించిన - మిగతా 2 లో

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : పొదుపు, ఆర్థిక క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచిన స్వయం సహాయక సంఘాల మహిళలు మరో అడుగు ముందుకేసి లక్షాధికారులుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. 'కెనరా నారీ శక్తి' పేరుతో డి.ఆర్.డి.ఏ. సౌజన్యంతో శుక్రవారం స్థానిక ఏ1 కన్వెన్షన్ హాలులో కెనరా బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన రుణమేళాలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కెనరా బ్యాంకు ప్రాధాన్యతారంగ రుణ విభాగ (పి.సి.) జనరల్ మేనేజర్ మమతా ఏ.జోషి, డి.ఆర్.డి.ఏ. పి.డి.వసుంధరలతో కలిసి తొలుత జ్యోతి ప్రజ్వలనం చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.హెచ్.జి. మహిళలు ఆర్థికంగా స్వశక్తితో నిలబడేలా బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని సూచించారు.

వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తికి నిధులు కేటాయించాలి

4లో

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ

ప్రతి విద్యార్థి ఆధార్ అప్డేట్ చేసుకోవాలి

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : ప్రతి విద్యార్థి ఆధార్‌ను అప్డేట్ చేసుకోవాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని నాలుగవ సచివాలయంలో ఏర్పాటుచేసిన ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ ఆధార్ కార్డును అప్డేట్ చేయించుకుని, కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్, వన్ స్టూడెంట్ నినాదంతో ప్రవేశపెట్టిన అపార్ కార్డ్ ఐడిని పొందాలని సూచించారు. అపార్ కార్డ్ పొందడం ద్వారా విద్యార్థి యొక్క విద్యా సమాచారం మొత్తం అందులో నిక్షిప్తం అయి ఉంటుందన్నారు. విద్యార్థులు పొందే ఏ సర్టిఫికెట్ అయినా కార్యాలయాల చుట్టూ తిరగకుండా , విద్యార్థుల సమగ్ర సమాచారం ఈ కార్డులో పొందుపరిచి ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అపార్ కార్డు పొందడం విద్యార్థి జీవితంలో ముఖ్యమైన అంశమన్నారు. ఎల్కేజీ నుండి పీజీ వరకు చదివే విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ కార్డును అప్డేట్ చేయించుకుని, అపార్ పొందాలని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

2 లో

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్మారకోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రకాశం జిల్లా ఎస్పీ పోలీసు ఆయుధాల ప్రదర్శనను ఒంగోలులోని పోలీస్ కళ్యాణ మండపంలో ప్రారంభించారు. అనంతరం విన్యాసాలులో భాగంగా పోలీసు జాగిలాలతో విన్యాసాలు నిర్వహించారు.

అనుమతులు తప్పనిసరి

- ఇష్టానుసారంగా బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు
- దుకాణ, తయారీ కేంద్రాల, గోడౌన్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : దీపావళి బాణసంచా తయారీ కేంద్రాలు, నిల్వ చేసే గోడౌన్స్, విక్రయించే దుకాణాలకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి ఉండాలని, ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి శుక్రవారం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. విక్రయదారులు, గోడౌన్స్, తయారీ కేంద్రాల యజమానులు పాటించవలసిన నిబంధనల గురించి వివరించారు. గతంలో వివిధ ప్రదేశాలలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల శ్రేయస్సును ఉద్దేశించి బాణాసంచా తయారీ కేంద్రాలకు, నిల్వ చేసే గోడౌన్లకు,విక్రయించే దుకాణాలకు పలు నియమ నిబంధనలు సూచించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.జిల్లాలో బాణసంచా తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి ప్రభుత్వ నియమ నిబంధలకు లోబడి బాణసంచా విక్రయించాలన్నారు. లైసెన్సులు లేకుండా ఎవరైనా మందుగుండు సామగ్రి తయారుచేసిన, నిల్వ చేసినా, విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని బాణసంచా తయారీ కేంద్రాలను, విక్రయ దుకాణాలను,నిల్వ ఉంచిన గోడౌన్‌లను సందర్శించి లైసెన్స్‌లు తనిఖీ చేయాలన్నారు. భద్రత ప్రమాణాలు ప్రభుత్వ నిబంధనల అనుగుణంగా ఉన్నాయా లేదా పరిశీలించాలన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను పాటించని యడల వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా సామగ్రి అక్రమ విక్రయాలు, నిల్వలకు సంబంధించిన సమాచారం ఉంటే డయల్ 100,112 నెంబర్‌లకు కాల్ చేసి సమాచారం - మిగతా 2 లో

రక్తదానం ప్రాణదానం

విశాలాంధ్ర-పామూరు : రక్తదానం ప్రాణ దానంతో సమానమని ఎస్ఐ టీ. కిషోర్ బాబు అన్నారు. శుక్రవారం పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా కనిగిరిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానాకు మండలం నుంచి ప్రత్యేక వాహనంలో యువకులు తరలించారు. ఎస్ఐ కిషోర్ బాబు తన సిబ్బందితో సహా రక్తదానం చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ దేశంకోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయ వచ్చన్నారు. రక్తదానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందన్నారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బందిని యువకులను అభినందించారు.

ఏఐటీయూసీ నాయకుడిని పరామర్శించిన ఎం.ఎల్ నారాయణ

విశాలాంధ్ర-దర్శి : ఏఐటియుసి నాయకులు కల్లూరి చిన అంజయ్యని ప్రకాశం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎంఎల్ నారాయణ పరామర్శించారు. ఆంజనేయులు ఇటీవల అనారోగ్యం పాలయ్యారు. ధైర్యంగా ఉండాలని చెప్పారు. దర్శి నియోజకవర్గ కార్యదర్శి మండపాకల రమేష్ ముళ్ళమూరు మండల బాధ్యులు అంజిరెడ్డి ఏఐటియుసి నాయకులు కోటం శెట్టి హనుమంతరావు, ఏఐ ఎస్ ఎఫ్ నాయకులు ఆర్ కరుణానిధి, జూపల్లి కోటేశ్వరరావు పలువురు సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ దందా

(మొదటిపేజీ తరువాయి)

రేషన్ బియ్యాన్ని యర్రగొండపాలెం, త్రిపురాంతకం ప్రాంతాలలోని రెండు రైస్ మిల్లులలో స్టాక్ ను పాలిష్ చేస్తున్నట్లు తెలిసింది. పాలిష్ చేసిన రేషన్ బియ్యాన్ని 25 కిలోల కొత్త బ్యాగులలో నింపి దర్జాగా ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. గతంలో రేషన్బియ్యాన్ని కొనుగోలు చేసిన అక్రమార్కులు ఇతర జిల్లాలకు తరలించి మిల్లర్లకు అమ్ముకుని లబ్ధిపొందే వారు. కానీ ప్రస్తుతం బడా వ్యాపారులే ఇక్కడకు వచ్చి స్థానిక అక్రమార్కుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. వీరికి డబ్బులు కూడా వెంటనే చెల్లిస్తుండడంతో స్థానిక అక్రమార్కులకు సులభంగానే డబ్బులు పొందుతున్నారు. దీంతో రేషన్బియ్యాన్ని కొని అమ్మితే వెంటనే డబ్బు వస్తోంది. దీంతో ఈ అక్రమ వ్యాపారం చేసే వారి సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతోంది. నియోజకవర్గం మొత్తం మీద ఇతర ప్రాంతాలకు ప్రతినెలా సుమారు 800 టన్నుల మేర తరలిపోతుండగా మరో 200 టన్నుల రేషన్బియ్యం మాత్రం ఇక్కడి హోటల్ల యజమానులు దోశ పిండిగా మార్చి, చిరువ్యాపారులు బోండాలు తినుబండారాల కింద మార్చి జీవనం సాగిస్తున్నారు. కేవలం 40 శాతం మంది మాత్రమే రేషన్బియ్యాన్ని సొంత అవసరాలకు వినియోగిస్తుండగా మిగతా 60 శాతం ఇలా అక్రమ పద్ధతిలో తరలిపోతోంది. సంబంధిత అధికారులు స్పందించి అక్రమ రేషన్ బియ్యం రవాణాను అరికట్టాలని ప్రజల కోరుతున్నారు.

సమాజం పట్ల బాధ్యత అవసరం

- జడ్పీ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ
- ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి

విశాలాంధ్ర-మార్కాపురం : సమాజం పట్ల విద్యార్థులకు బాధ్యతతోపాటు క్రమశిక్షణ కూడా అవసరమని జడ్పీ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. శుక్రవారం డాక్టర్ సామ్యేల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకాయమ్మ మాట్లాడుతూ చదువంటే కేవలం పుస్తకాలు మాత్రమే కాదని, తోటివారిపట్ల గౌరవ మర్యాదలు, ప్రేమాభిమానాలు చూపాలని అన్నారు. కష్టపడే నైజాన్ని అలవాటు చేసుకోవాలని, చదువుపైనే దృష్టిసారిస్తూ తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఆమె సూచించారు. కళాశాలలో ఉన్న సౌకర్యాలను "ఉపయోగించుకుని మంచి సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా స్థిరపడాలని ఆమె ఆకాంక్షించారు. కళాశాల టెక్నికల్ అడ్వయిజర్, మాజీ మంత్రి, వైయస్సార్సీపి మెంబరు డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ రానున్న రోజులో కళాశాలలోనే సెంటర్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ స్థాపించనున్నట్లు తెలిపారు. వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో సాంకేతిక విద్యను అందుబాటులోనికి తేవాలన్న లక్ష్యంతో తన తండ్రి సామ్యేల్ జార్జి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొట్టమొదటి కళాశాలను స్థాపించి ఇంజనీరింగ్ విద్యను అందుబాటులోనికి తెచ్చారని అన్నారు. పలువురు పేద విద్యార్థులకు కూడా తాము ఇంజనీరింగ్ విద్యను ఉచితంగా అందించామని అన్నారు. జార్జి కళాశాలలో జరిగిన ఇంజనీరింగ్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముందుగా డాక్టర్ జార్జి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు, డీన్ అకడమిక్, డాక్టర్ ఎం మస్తానయ్య, హెచ్ఓడిలు పాల్గొన్నారు. అనంతరం వెంకాయమ్మను మాజీ మంత్రి సురేష్ ఘనంగా సన్మానించారు.

ఆయుధాల ప్రదర్శన

విశాలాంధ్ర-ఒంగోలు : పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే స్మారకోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రకాశం జిల్లా ఎస్పీ పోలీసు ఆయుధాల ప్రదర్శనను ఒంగోలులోని పోలీస్ కళ్యాణ మండపంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు విధి నిర్వహణలో వాడే పోలీస్లు ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరు, పరికరాలు సాంకేతిక సాధనలను గురించి ఎస్పీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరులను స్మరించుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన తీసుకొచ్చేందుకు స్మారకోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, పరికరాలు, బాధ్యతలు, శాంతిభద్ర నిర్వహణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని, క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ప్రశాంత వాతావరణమునకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. పోలీసుల ఉపయోగించే వివిధ రైఫిల్స్ అండ్ పిస్టల్, త్రోయింగ్ వెహికల్, బుల్లెట్ ప్రూఫ్ వెహికల్, కమ్యూనికేషన్ వాహనం, 207 వజ్ర వాహనం, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, రబ్బర్ బుల్లెట్స్, ట్రాఫిక్ రూల్స్ మరియు చిహ్నాలు, ట్రాఫిక్ పరికరాలు, రోడ్ సేఫ్టీ వాహనాలు, వెహికల్ ఇన్ స్పెక్షన్ మిర్రర్, నైట్ విజన్, డే విజన్ పరికరాలు, బైనాక్యులర్, డ్రోన్ కెమెరా, బాడి వోర్న్ కెమెరా, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, ఫేక్ నోట్ డిటెక్టర్, వ్రేలిముద్రల సేకరించే పరికరాలు అవి పనిచేయు విధానం గురించి ఎస్పీ విద్యార్థులకు, ప్రజలకు స్వయంగా వివరించారు.

అబ్బురపరిచిన పోలీస్ జాగిలాలు విన్యాసాలు

విన్యాసాలలో భాగంగా ముందుగా జిల్లా ఎస్పీకి చీటా, మ్యాగీ, జాకీ జాగిలాలు గౌరవ వందనం చేశాయి. ఒబిడియన్స్ వ్యాయామం తదుపరి మ్యాగీ జాగిలం పేలుడు పదార్థాలు ఉంచిన బాక్సులను గుర్తించాయి. ఆ తర్వాత జాకీ జాగిలం తన కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా దాటకుంటూ లక్ష్యాన్ని ఛేదించేందుకు ఉపయోగపడే హార్డిల్స్ జంపు విన్యాసాలను మరియు సెంట్ డిస్క్రిప్షన్ గుర్తించాయి. ఈ జాగిలాలు పేలుడు పదార్థాలు మరియు హత్యలు, దొంగతనాలు జరిగిన సందర్భాలలో నిందితులను గుర్తించడం కోసం జాగిలాలు విధులు నిర్వహిస్తాయి. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఎస్పీ ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, పాల్గొన్నారు.

వ్యవసాయశాఖ సిబ్బందికి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని శంకర్ రెడ్డి వ్యవసాయ, ఫార్మశీ కళాశాలలో శుక్రవారం ఆర్ కేవీవై-రాఫ్టర్ పథకం కింద జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ఆధ్వర్యంలో గిద్దలూరు, మార్కాపురం వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని రైతు సేవా కేంద్ర సిబ్బంది, వ్యవసాయ విస్తరణాధికారులు, వ్యవసాయాధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త ఎస్ రామ మోహనరావు మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం సిబ్బంది వారి పరిధిలోని అన్ని పంటలను యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. తెగుళ్లపై సరైన అవగాహన కలిగి ఉండి, రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సలహాలివ్వాలని సూచించారు. అనంతరం సీఎల్ ఎస్, పీఈఎస్ ఎస్, ఎన్ పీఎస్ ఎస్ యాప్స్, వాటి ప్రాముఖ్యతను గురించి వివరించారు. గిద్దలూరు, మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీనాయక్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి, వ్యవసాయశాఖ ద్వారా అమలవుతున్న పథకాలు, సాంకేతిక సమాచారాన్ని రైతులకు చేరవేయాలని తెలిపారు. కార్యక్రమంలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త టి. వెంకటేశ్వర రెడ్డి, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి వీవీ శేషమ్మ, గిద్దలూరు, మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు తప్పనిసరి

(మొదటిపేజీ తరువాయి)

అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

- నిబంధనలు ఇవే :

- బాణాసంచా నిల్వచేసే గూడెం నిర్వాహకులు, తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుండి అనుమతులు పొందాలి.
- నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలి.
- అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలి.
- ఆ ప్రదేశాలలో ప్రమాదం జరగడానికి అవకాశం వుండే సిగరెట్లు తాగడం వంటి చర్యలు చేయరాదు.
- మండే స్వభావం ఉన్న పెట్రోల్, అగ్గి పెట్టెలు ఇతర వస్తువులు అనుమతించరాదన్నారు.
- విధులు నిర్వహించే సిబ్బందికి అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన ఉండాలి.
- బాణాసంచా విక్రయ దుకాణాలు అధికారులు సూచించిన ప్రదేశాలలోనే ఏర్పాటు చేసుకోవాలి.
- జనావాసాలకు, విద్యాసంస్థలకు, వైద్య శాలలకు దూరంగా బాణాసంచా విక్రయాలు జరగాలి.
- బాణాసంచా విక్రయ దుకాణాల మధ్య నిర్దిష్ట దూరం ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలి.
- ప్రతీ దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలెండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలి.

మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : పోలీసుల అమరవీరుల దినోత్సవం 2024 సందర్భంగా కనిగిరి పట్టణంలోని శుక్రవారం కనిగిరి పోలీస్ స్టేషన్ నందు కనిగిరి సీఐ ఖాజావలి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హనుమంతునిపాడు మండలం నుండి 25 మంది యువకులు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మరియు హెచ్ఎంపాడు మండల పోలీస్ స్టేషన్ ఎస్సై.కే.మాధవరావు ఆధ్వర్యంలో యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీకటి వెంకట సుబ్బయ్య, యువకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొని రక్తదానం చేశారు.

రక్తదానం..ప్రాణదానం

వీసీపల్లి ఎస్సై జి కోటయ్య

విశాలాంధ్ర-పీసీపల్లి : రక్తదానం ప్రాణ దానంతో సమానమని పీసీపల్లి ఎస్ఐ జి కోటయ్య అన్నారు. పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా కనిగిరిలో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో పీసీపల్లి మండలం నుంచి సుమారు 30 మంది యువకులు ఎస్సై జి కోటయ్య తన సిబ్బందితో సహ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దేశంకోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలకు గుర్తుగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చన్నారు. రక్తదానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందన్నారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బందిని యువకులను అభినందించారు.

పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివి

ఎస్సై మధుసూదన్ రావు

విశాలాంధ్ర-వెలిగండ్ల : పోలీస్ అమరుల త్యాగాలు మరువలేని ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఏకైక వ్యవస్థ పోలీస్ లు అని వెలిగండ్ల ఎస్సై మధుసూదన్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిగండ్ల పోలీస్ స్టేషన్లో విభిన్న ప్రతిభావంతులకు దుప్పట్లు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పోలీస్ అమరులు త్యాగాలను ఎన్నడు గుర్తుంచుకోవాలని ప్రజల కోసం సేవకులుగా నిరంతరం సేవలందిస్తున్న వ్యవస్థ పోలీసులేనని అటువంటి వారిని స్మరించుకోవడం మన బాధ్యతని ఆయన అన్నారు అనంతరం 25 మంది విభిన్న ప్రతిభవంతులకు దుప్పట్లు పెన్నులు పెన్సిళ్లు నోటు పుస్తకాలు తన సొంత నిధులతో పంపిణీ చేశారు. ఎంఈఓ దాస్ ప్రసాద్, వెలిగండ్ల ప్రధానోపాధ్యాయులు రాఘవాచారి, రైటర్ అచ్చిరెడ్డి, రవణమ్మ కాసింబి, ఐఆర్ టి.తిరుపతిరెడ్డి, ఏడుకొండలు రవి కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణం పనులు ప్రారంభం

విశాలాంధ్ర-పీసీపల్లి : పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా లక్ష్మక్కపల్లి పంచాయతీ నుండి వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారి పల్లి పంచాయతీలోని ఆర్అండ్ బి రోడ్డు వరకు గల మార్గ మధ్యలో ఇటీవల కల్వర్టు నిర్మాణాల కోసం 25 లక్షల రూపాయల నిధులు కేటాయించారు. పనులకు సంబంధించి గ్రామ మాజీ సర్పంచ్ కోటపాటి మాల్యాద్రి ఆధ్వర్యంలో శుక్రవారం టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ముందుగా జేసీబీ సహాయం జంగిల్స్ క్లియర్ చేశారు. పనులు త్వరగా పూర్తిచేసి రాకపోకలకు అవకాశం కల్పించేందుకు కృషి చేస్తాన్నారు. బస్సు సౌకర్యం కల్పిస్తే పీసీపల్లి, పెద్ద ఇర్లపాడు నుంచి అయ్యవారిపల్లి, వలేటి వారిపాలెం మీదగా కందుకూరు వెళ్ళేందుకు సులువుగా ఉంటుందని చెప్పారు. వ్యాపారం, విద్యా ,వైద్య సౌకర్యాలకు ఇబ్బందులు ఉండవని తెలిపారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన మాలకొండలో వెలసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడానికి పశ్చిమ ప్రాంతం నుండి ఎక్కువగా శుక్ర, శనివారాల్లో ఈ మార్గం నుండే వెళ్తుంటారని ఇప్పుడు ఆ సమస్య కూడా లేదని అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

గొట్టిపాటి, ఉగ్రను కలిసిన వేమూరి

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి పంచాయతీ మాజీ ఎంపీటీసీ వేమూరి సుబ్బారావు శుక్రవారం అమరావతిలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డిని కలిశారు. మండలానికి సంబంధించి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. పిసిపల్లి మండలం వెనుకబడిన ప్రాంతమని ఫ్లోరిన్ నీటితో ప్రజలంతా ఇబ్బంది పడుతున్నారని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి పీసీపల్లి మండలాన్ని చేర్చి సాగునీరు త్రాగునీరులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

భూ రీసర్వే సమస్యలపై గ్రామ సభ

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని శ్యానంపూడి గ్రామంలో మండల తహసీల్దార్ రవి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ సభ నిర్వహించామని, మీ సమస్యల పరిష్కారానికై ఈ అవకాశాన్ని సద్వినియోగం కోరారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ సమస్యల గురించి రైతులు విరివిగా పాల్గొని అర్జీలు అందజేశారని, వాటిలో ముఖ్యంగా జాయింట్ ఎల్పియమ్స్ 8, ఎక్స్టెంట్ వేరియేషన్స్ 6,మ్యూటేషన్ 42, ఆధార్ మరియు మొబైల్ నెంబర్ కరెక్షన్స్ 1, క్లాసిఫికేషన్ యూజెస్ 1,క్యాస్ట్ కరెక్షన్ 1,డబుల్ ఖాతా 1, మొత్తం 60 అర్జీలు వచ్చాయని, ఈ సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్, వీఆర్వో, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలను ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీ, లింగారెడ్డి కాలనీకి చెందిన మండల ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ-2 అచ్యుత సుబ్బా రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ పూర్తి చేసి ఎఫ్ఏ2 పరీక్షలకు సిద్ధం చేయాలని కోరారు. విద్యార్థుల వర్క్ బుక్‌లను పరిశీలించి అపాల్ ఐడి కార్డు కార్యక్రమాలను రేపటిలోపు పూర్తి చేయాలన్నారు. ఎండిఎం, సిసిఈ మార్కుల రికార్డులను, ఉపాధ్యాయ డైరీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మండల విద్యాశాఖ అధికారి అచ్యుత సుబ్బారావు భోజనం చేశారు. విద్యాశాఖ అధికారి దృష్టికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.కె మౌలాలి పాఠశాలకు బిల్డింగ్లేనివిషయాన్ని ఉన్నతాధికారికి తెలియపరిచారు.

పోలీస్ ఓపెన్ హౌస్‌పై విద్యార్థులకు అవగాహన

ఎస్ఐ రాజ్ కుమార్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన కొనకనమిట్ల పోలీస్ స్టేషన్లో ఎస్సై టి రాజకుమార్ తన సిబ్బంది కొనకనమిట్లలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీస్ ఓపెన్ హౌస్‌పై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, పోలీస్, స్టేషన్ పరిసరాలు, లాకప్ గది కంప్యూటర్ గది, వైర్లెస్ సెట్ అంటే ఏమిటి ఆ సెట్టు ద్వారా జిల్లాలో ఎక్కువ స్టేషన్లకు సమాచారం ఇవ్వొచ్చని పలువిషయాలను గురించి విద్యార్థులకు విపులోకరంగా వివరించారు. గురువారం ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. బుధవారం 27 మంది రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని తహసీల్దారు వద్ద బైండోవర్ చేయించారు. బైండోవర్ దాటి ప్రవర్తించిన వారికి లక్షల రూపాయలు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు సత్ప్రవర్తన కలిగి నడుచుకోవాలనివారికి సూచించారు . ఈకార్యక్రమంలో ఏ ఎస్ఐ మురళీకృష్ణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సమాజంలో మంచిగా జీవించాలి రౌడీషీటర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : సమాజంలో మంచిగా బతికి పేరు తెచ్చుకోవాలని ఎస్ఐ సంపత్కుమార్ ఆకాంక్షించారు. స్థానిక పోలీసుస్టేషన్లో మండలంలోని రౌడీషీటర్లకు ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ రౌడీయిజం చేస్తే నష్టం జరుగుతుందని, దీంతో కుటుంబాలు నాశనం అవుతాయన్నారు. గ్రామాలు ప్రశాంతంగా ఉండాలిగానీ నేరాల మయం కాకూడదని ఎస్ఐ హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా చిన్న గొడవ చేసినా, రౌడీయిజం చేసినా కేసు నమోదు చేసి జైలు పంపుతామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ మం చిగా, బుద్ధిగా మసులుకుంటే అధికారులు తగు మేలు చేస్తారని చెప్పారు. గ్రామాలు ప్రశాంతతకు మారు పేరుగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్న బాధ్యులు అవుతారని హెచ్చరించారు అనంతరం రౌడీషీటర్లను మార్కాపురం డీఎస్పీ ఎదుట హాజరుపరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలు

విశాలాంధ్ర-గిద్దలూరు : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో గిద్దలూరు అర్బన్, రూరల్ సీఐలు సురేష్, రామ కోటయ్యల్ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్ రావు, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్యలు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో రాచర్ల ఎస్సై, మరియు ఏఎస్ఐ షేక్ జిలాని తన కుమారుడు జావేద్‌తో కలిసి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పశుగణన ప్రారంభం

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాల్లో 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం శుక్రవారం నుండి ప్రారంభమైన సందర్భంగా పశుసంపద లెక్కింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. బేబి రాణి తన సిబ్బందితో కలసి జిల్లా కలెక్టర్ గారి నివాసంను సందర్శించి వివరాలు సేకరించడం జరిగింది. వివరాలు సేకరించినట్లుగా పశు సంవర్ధక శాఖ సిబ్బంది గోడపై స్టికర్ ను అంటించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ఈ కార్యక్రమం వచ్చే ఏడాది ఫిబ్రవరి 28వ తేదీ వరకు కొనసాగనున్నందున, నిర్ణీత గడువులోపు జిల్లాలోని ప్రతి ఇంటిని సందర్శించి, పశు గణన సమగ్ర సమాచారాన్ని సేకరించాలన్నారు.

ఉరివేసుకొని యువకుడి మృతి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండలం తెల్లగట్ల గ్రామానికి చెందిన చిలుకబత్తిని పోచాలు వయస్సు (19) సంవత్సరాలు యువకుడు ఉరివేసుకొని చనిపోయాడు తండ్రి పెద్దకోటయ్య. చిలకబత్తిని లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్ఐ సంపత్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని కేసు పూర్వపరాలు విచారిస్తున్నారు. సందర్భంగా గురువారం ఉదయం చనిపోయాడని తెలియజేశారు. ఈ అనే సంఘటన గురించి ఎస్ఐ మాట్లాడుతూ చిలక బత్తిని పోచాలు అనే యువకుడు వ్యక్తిగత సమస్యల వల్ల మనస్థాపంచెంది తన ఇంటిలోనే ఉరివేసుకొని సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈనెల 26వ తేదీన మానేపల్లి, 29వ తేదీన మర్రివేముల, వచ్చేనెల 5వ తేదీ కవలకుంట ఏడో తేదీన నరసాపురం గ్రామ సభలను సద్వినిచేసుకోవాలని ఆయన తెలిపారు.

వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తికి నిధులు కేటాయించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ

విశాలాంధ్ర-దర్శి : వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు నిధులు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ కోరారు. శుక్రవారం స్థానిక గుజ్జుల సరళ దేవి భవన్ సీపీఐ కార్యాలయంలో దర్శి నియోజకవర్గ సమితి సమావేశం కురేటి బాలయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు వరప్రసాద లాంటిది వెలిగొండ ప్రాజెక్ట్ అని అది ఆఖరి దశలో ఉన్నదని ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు నిధులు కేటాయించాలని కోరుతూ ఈనెల 28వ తేదీన అన్ని సీపీఐ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక చొరవ చూపాలని ప్రాజెక్టు గనుక పూర్తి అయితే మూడు జిల్లాలకు సాగునీరు తాగునీరు అందుతాయని పశ్చిమ ప్రకాశం అభివృద్ధి చెందుతుందని ఆయన వివరించారు. ఈ విషయం పై రాష్ట్రమంత్రి నిమ్మల రామానాయుడు కూడా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని ఆయన కూడా సానుకూలంగా స్పందించారని నారాయణ వివరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వెలిగొండ ప్రాజెక్టు కోసం దశ దశల ఉద్యమం చేసిందని ఆయన తెలిపారు. వెలుగొండ నిర్వాసితులకు ఇవ్వాల్సిన ప్యాకేజీని కూడా వెంటనే వారికి చెల్లించి న్యాయం చేయాలని ఆయన కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో దొన కొండ కురిచేడు మండలాలను వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోకి వస్తాయని ఆ ప్రాంతాల్లోని ప్రజలందరూ వెలుగొండ నిధుల సాధన కోసం సీపీఐతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మీ వీరాంజనేయులు, సుంకర. అంజిరెడ్డి, కే హనుమంతరావు, జూపల్లి కోటేశ్వరరావు, ఆర్ కరుణానిధి, అరుణమ్మ, రామాంజి, స్టాలిన్ సీపీఐ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-కొండెపి : గ్రామాల్లో ప్రజలకు వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై కల్పించాలని జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి డాక్టర్ వాణిశ్రీ సూచించారు. పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెన్నూరు చోడవరం కొండెపి పెదకండ్లగుంట గ్రామాల్లో శుక్రవారం వాణిశ్రీ హెల్త్ సెంటర్‌లను పరిశీలించారు. ఆరోగ్య సిబ్బందికి సీజనల్ వ్యాధుల పట్ల పలు సూచనలు సలహాలు ఇచ్చారు. హెల్త్ సెంటర్లలో నిర్వహించే ఆరోగ్య సేవలకు సంబంధించి రికార్డులు తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలు వృద్ధుల గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మంచి నీటిని క్లోరినేషన్ చేయించాలని సూచించారు. పెట్లూరు ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి డాక్టర్ అనూష, సిబ్బంది పాల్గొన్నారు.

దీపావళి టపాసుల స్టాక్ పాయింట్ తహసీల్దార్ తనిఖీ

విశాలాంధ్ర-కొండెపి : స్థానిక పోలిరెడ్డిపాలెం సమీపంలో టపాసులు స్టాక్ పాయింట్ ను తహసీల్దార్ మురళి శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ పాయింట్ లో ఉన్న స్టాక్ ను అందుకు సంబంధించిన రికార్డులను తహసీల్దార్ పరిశీలించారు. కాకర్స్ ను భద్రపరిచే విషయమై తగిన చర్యలు తీసుకోవాలని షాప్ నిర్వాహకుడికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్చక పరీక్షల గడువు పెంపు

విశాలాంధ్ర-కొండెపి : ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహించే అర్చక పరీక్షలకు దరఖాస్తులు అందించే గడువును ఈనెల 31వ తేదీ వరకు పొడిగిస్తు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆంధ్ర రాష్ట్రీయ అర్చక సంఘం ఆదిశైవ జిల్లా కార్యదర్శి సోమరాజు పల్లి రాఘవేంద్ర శర్మ శుక్రవారం తెలిపారు. 40 సంవత్సరాలు దాటిన వారు మౌఖిక పరీక్షకు హాజరు కావచ్చు అన్నారు. మిగతావారు రాత పరీక్షలు హాజరు కావాలని తెలిపారు. పరీక్షలు అందరూ రాసి అర్హత సాధించి దేవాలయాల్లో మంచిగా అర్చకత్వం చేయాలని కోరారు.

27న జీ తెలుగులో డబుల్ఇస్మార్ట్

విశాలాంధ్ర/ఒంగోలు : జీ తెలుగు ఈ వారం మరో కొత్త సినిమాతో వచ్చేస్తోంది.ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన మాస్ఎంటర్టైనర్ 'డబుల్ ఇస్మార్ట్' సినిమాను ఈ వారం వరల్డ్ టెలివిజన్ప్రీమియర్‌గా అందిస్తోందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అద్భుతమైన కథ, కథనంతో పాటు పూరీ జగన్నాథ్ డైరెక్షన్, రామ్ నట విశ్వరూపంతో డబుల్ ఇస్మార్ట్, ఈ నెల 27న సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా కథ అంతర్జాతీయ మాఫియా డాన్ బిగ్ బుల్ (సంజయ్ దత్) చుట్టూ తిరుగుతుందన్నారు. అతని జ్ఞాపకశక్తిని మరొకరి మెదడుకు బదిలీ చేయడం వల్ల అతను అమరుడవుతాడని ఒక శాస్త్రవేత్త సూచించడంతో అందుకు సరిపోయే వ్యక్తి కోసం అన్వేషణ మొదలవుతుందన్నారు. ఆ అన్వేషణలో హైదరాబాద్‌లోని శంకర్ (రామ్ పోతినేని)సరైన వ్యక్తిగా గుర్తించడంతో బిగ్‌బుల్ మెమరీ ట్రాన్స్‌ఫర్ జరుగుతుందన్నారు. ఆ తర్వాత ఏం జరుగుతుందనే విషయం తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే డబుల్ ఇస్మార్ట్ సినిమా చూడాల్సిందే అన్నారు. రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన ఈ సినిమాలో సంజయ్ దత్, గెటప్ శ్రీను, అలీ, షాయాజీ షిండే, ఝాన్సీ వంటి నటులు కీలక పాత్రలు పోషించారన్నారు. యాక్షన్, కామెడీ, థ్రిల్లింగ్ కాన్సెప్ట్తో రూపొందిన ఈ మాస్ఎంటర్టైనర్ని జీ తెలుగు వేదికగా ఈ నెల 27న మీరు తప్పకుండా చూడాలన్నారు.

విద్యార్థులకు అర్థం అయ్యే రీతిలో బోధించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : విద్యార్థులకు సులభ రీతిలో అర్థం అయ్యేలా బోధించాలని మండల విద్యాశాఖాధికారి జి.సుబ్బయ్య అన్నారు. బొద్దికూరపాడు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎస్సీవీఆర్)ను శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఉపాధ్యాయులచే మాదిరి పాఠ్యాంశాలను బోధింపచేసారు. అన్ని రకాల రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేసారు. ఎంఈఓ-2 సుధాకర రావు తనిఖీలో పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీమన్నారాయణ, సీఆర్పీ మారుతి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కేజీబీవీ బాలికలు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయానికి చెందిన నలుగురు బాలికలు క్రీడల్లో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయురాలు కళ్యాణి తెలిపారు. కందుకూరు టీఆర్ఆర్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్‌లో సీనియర్స్ విభాగంలో నాగమల్లేశ్వరీ డిస్క్ త్రో ప్రథమ, హౌసిక 400 మీ పరుగు పందెం ద్వితీయ, కుర్రా నాగమణి లాంగ్ జంప్‌లో ద్వితీయ, జూనియర్స్ విభాగంలో యం.సిరి చందన 400 మీ, 600 మీ పరుగు పందెంలో ప్రథమ స్థానాల్లో నిలిచారు. వీరు నవంబర్ 2వ తేది శ్రీకాకుళంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని కళ్యాణి తెలిపారు.

భూ సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-దొనకొండ: గ్రామ సభల్లో భూ సమస్యలు అర్జీల ద్వారా తెలిపి పరిష్కారం పొందాలంటూ తహసీల్దార్ బి.రమాదేవి తెలిపారు. మండలంలోని ఇండ్లచెరువు పంచాయతీ రాగమక్కపల్లి గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఆమె పాల్గొని ప్రజల నుండి 29 అర్జీలు స్వీకరించారు. అర్జీలు పరిశీలించి సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బందిని పంపించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వేతో భూ సమస్యలు గుర్తించటంతో పాటు పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. ఆన్‌లైన్ పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తామన్నారు. గ్రామ సభలను గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.

పోలీస్ విధుల పట్ల విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు హై స్కూల్ కు చెందిన విద్యార్థులు పోలీస్ స్టేషన్ను శుక్రవారం సందర్శించారు. విద్యార్థులకు పోలీసు విధులు చర్యల పట్ల అవగాహన కల్పించడంలో భాగంగా ఫిజికల్ డైరెక్టర్ జి భావన్నారాయణ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వై నాగరాజు విద్యార్థులకు పోలీసుల ప్రాధాన్యత, ప్రజలకు రక్షణ, చర్యలపై వివరించారు. కేసు నమోదు చేయడం, నిందితులను అరెస్టు చేయడం, కోర్టులో హాజరు పరచడం వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ వెంకటశ్వర్లు, సిబ్బంది ఎస్ కాలే, పున్నారావు, మరియా బాబు, సూరిబాబు, కాసిం పాల్గొన్నారు.

రీ సర్వే తప్పులను సవరిస్తాం

విశాలాంధ్ర-ముండ్లమూరు : రీసర్వేలో జరిగిన తప్పులను గ్రామసభల ద్వారా గుర్తించి సవరిస్తామని ఎఫ్ఏసి తహసీల్దార్ ఆర్ శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని బల్లపల్లి గ్రామంలో శుక్రవారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో రైతులు నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. రీ సర్వేలో కొన్ని అనివార్య కారణాలతో జరిగిన చిన్న చిన్న తప్పులను సవరించుకునే అవకాశం వచ్చిందన్నారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు గ్రామ సభలో9 అర్జీలు అందజేశారని తెలిపారు. రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ ఏ స్రవంతి, ఎం ఆర్ ఐ పి వి ఎస్ ఆర్ మూర్తి, సర్వేయర్ సిహెచ్ కోటరాజు, బల్లపల్లి వీఆర్వో కే రాఘవరెడ్డి, శంకరాపురం వీఆర్వో ఐ సుజాత, గ్రామ సర్వే పార్వతి పాల్గొన్నారు.

రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్ ఫోర్స్ మెంట్ డిటి లక్ష్మి ప్రసన్న అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రేషన్ డీలర్లు సమయపాలన పాటించి సకాలంలో కార్డుదారులకు రేషన్ బియ్యాన్ని అందించాలన్నారు. రేషన్ బియ్యం తూకాల్లో తేడాలు వస్తే ఆ షాపు సీజ్ చేయటం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏసి తహసీల్దార్ ఆర్ శ్రీకాంత్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ఏ స్రవంతి, ఎంఆర్ఐపివిఎస్ఆర్.మూర్తి. సీనియర్ అసిస్టెంట్ పోగుల శేషగిరిరావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలించాలి

ఎంపీడీవో కుసుమ కుమారి

విశాలాంధ్ర - బల్లికురవ : చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేయడంతో బాలికలు శారీరకంగా, మానసికంగా,ఆర్థికంగా,లైంగికంగా అనేక ఇబ్బందులకి గురవుతారని బాల్య వివాహాలు నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపీడీవో కుసుమ కుమారి అన్నారు.శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాలల హక్కులు పరిరక్షణ,బాల్య వివాహాల నిర్మూలనపై ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నేడు సమాజంలో ఆడపిల్ల పెళ్లి బరువుగా భావించి అనేక మంది తల్లిదండ్రులు చిన్న వయసులో వివాహాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు పిల్లల పెంపకం బరువుగా కాకుండా బాధ్యతగా గుర్తించి వారికి విద్యాబుద్ధులు నేర్పించి వారు ఉన్నత శిఖరాల అవరోహించేందుకు కృషి చేయాలి అన్నారు.వైద్యాధికారి మాట్లాడుతూ పిల్లల్లో 11 సంవత్సరాల వయసులో హార్మోన్స్ ఇన్ బ్యాలెన్స్‌లో ఉంటాయని ఈ వయసులో ప్రెగ్నెన్సీ వస్తే ఫిజికల్గా మెంటల్‌గా ఎదుగుదల లేక రక్తహీనతకు గురవుతారన్నారు. కొన్ని సార్లు తల్లి బిడ్డ మరణించే అవకాశాలు కూడా ఉన్నాయన్నారు.సిడిపిఓ సుధా మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకై బాల్య వివాహాలు నిర్మూలనకు కమిటీలు సమర్ధవంతంగా పనిచేయాలన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి కమిటీలు మీటింగ్ నిర్వహించి బాల్య వివాహాల వల్ల పిల్లలకు కలిగే నష్టాలను గ్రామాలలోని తల్లిదండ్రులకు వివరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమేష్ బాబు,ఎంఈ ఫౌండేషన్ మండల బాధ్యులు హరిహర రెడ్డి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు , పంచాయితీ కార్యదర్శులు, వీఆర్వోలు,మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు,వెల్ఫేర్ అసిస్టెంట్లు,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఆర్‌సీఐ జిల్లా అధ్యక్షులుగా 'లక్కిపోగు'

విశాలాంధ్ర-పర్చూరు: హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా బాపట్ల జిల్లా అధ్యక్షులుగా పర్చూరు గ్రామానికి చెందిన లక్కిపోగు ప్రతాప్ కుమార్‌కు హెచ్ఆర్‌సీఐ జాతీయ అధ్యక్షులు చెన్నుపాటి శ్రీకాంత్ నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌కుమార్‌ను పలువురు అభినందించారు. ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ త్రికరణశుద్ధితో విధులు నిర్వహిస్తానని తెలిపారు. రెండు సంవత్సరాల కాలపరిమితితో నియామకం జరిగిందని, హెచ్ఆర్‌సీఐ వారికి ధన్యవాదములు తెలిపారు.

వ్యాపారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

విశాలాంధ్ర - చీరాల : తూనికలు కొలతలలో వ్యాపారులు నిష్పక్ష పాతంగా వ్యవహరించాలని తూనికలు కొలతలు ఇనిస్పెక్టర్ నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం తూనికలు కొలతలు శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు వ్యాపారులు అందించే వస్తువుల కొలతలలో తేడాలు ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఏప్రిల్ నుంచి నేటి వరకు తమ పరిధిలోని 13మండలాల్లో తప్పుడు కొలతలపై 171 కేసులు నమోదు చేశామని, పారదర్శక పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. అధిక ధరలకి అమ్ముతున్న వైన్ షాపులు నాలుగు,చికెన్ మటన్ షాపులు ఐదు,మరికొన్నింటిపై ఇప్పటికే రూ.9,31000 జరిమానా విధించామన్నారు. ప్రజలు తూనికలు కొలతలలో అవకతవకలు జరిగినట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

వెలగని విద్యుత్ దీపాలు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని తాలూకా ఆఫీస్ ఎదురు ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై విద్యుత్ వెలుగులు ఉండాల్సిన సమయంలో చిమ్మ చీకట్లు కమ్ముకొని లైట్లు వెలగపోవటంతో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కాంతి లేకుండా వెలవెల పోతున్నదని పట్టణ ప్రజలు,అంబేద్కర్ వాదులు, అంబేద్కర్ సంఘాలు మున్సిపల్ అధికారుల తీరు పట్ల తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. గతంలో విగ్రహంపైన రాత్రి వేళల్లో జిగేల్ మనిపించే విధంగా విద్యుత్ లైట్లు వెలుగుతూ ఉండేవి కొన్ని నెలలుగా అంబేద్కర్ విగ్రహం పైనలైట్లు వెలగడం లేదు. విగ్రహానికి దగ్గరలో న్యాయస్థానం, పోలీస్ స్టేషన్లో, తహసీల్దార్ కార్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఈ ప్రాంగణంలోనే ఉన్నాయి ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, మున్సిపల్ కమీషనర్ స్పందించి తక్షణం చర్యలు చేపట్టాలని దళిత అంబేద్కర్ యువజన సంఘాలు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

రైతులు పశుగణన చేయించుకోవాలి

విశాలాంధ్ర - రేపల్లె : పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే 21వ అఖిల భారత పశు గణన పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ ఆవిష్కరించారు.ఈనెల 25వ తేది నుండి ఫిబ్రవరి 28వ తేది 2025 వరకు మీ ఇంటికి వచ్చి మీ పశువుల సమగ్ర సేకరణ చేస్తారన్నారు.ప్రతి ఒక్కరూ విధిగా సమాచారాన్ని అందించండి, తద్వారా పశుగణ పథకాల రూపకల్పనకు తోడ్పాటు అందించిన వారు అవుతారని తెలియజేశారు.రేపల్లె సహాయ సంచాలకులు డాక్టర్.నాంచారయ్య మాట్లాడుతూ పశుగణన పూర్తి అయ్యిన ప్రతి హౌస్ హోల్డ్‌కి స్టికర్ అంటించటం జరుగుతుందనీ,ప్రతి రైతు పశు గణన చేయించుకోవాలని వచ్చిన సిబ్బందికి సహకరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు రేపల్లె మండలం డాక్టర్ ఎ.ప్రవీణ్ కుమార్, గుత్తా వారిపాలెం డాక్టర్.రోషన్ బేగ్,రేపల్లె మున్సిపల్ కమీషనర్ సాంబశివరావు, సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధికి మెరుగైన వైద్యం

విశాలాంధ్ర - చీరాల : క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే మెరుగైన వైద్యం అందించవచ్చని క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.వీ రఘునందన్ అన్నారు.చీరాల ప్రభుత్వ వైద్యశాలలో ఒంగోలుకు చెందిన హెచ్ సీజి ఎం.ఎన్.ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి మనిషికి తెలియకుండానే శరీరంలో వ్యాపించి ప్రాణాంతకానికి దారి తీస్తుందని,ఆధునిక వైద్యంతో క్యాన్సర్‌ని పూర్తిగా అదుపులో ఉంచుకొని ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు.ప్రతినెలా నాలుగవ శుక్రవారం చీరాల ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పథకం క్రింద క్యాన్సర్ చికిత్సకు వైద్యం చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శరత్ కుమార్,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదుకు సిద్ధం కావాలి

ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గంలో అరవై శాతం సభ్యత్వ నమోదు పూర్తి చెయ్యాలని,పార్టీ కార్యకర్తలు సభ్యత్వ నమోదుకు సిద్ధం కావాలని చీరాల ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య అన్నారు.శుక్రవారం టీడీపి పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు సభ్యత్వ నమోదుపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులను గురి చేసిందని పార్టీ కార్యకర్తలు మనో ధైర్యంతో నిలబడి పార్టీని అధికారంలోకి తెచ్చారన్నారు.ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం లభించిందన్నారు. వందరూపాయలు పెట్టు టీడీపీ సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షలు ప్రమాద భీమాతో పాటు కుటుంబ సభ్యులకు విద్యా వైద్యం ఉపది సహాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు.ప్రతి కార్యకర్త మొక్కవోని దీక్షతో సభ్యత్వ నమోదు నిర్వహించి టార్గెట్ పూర్తి చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య,సజ్జ హేమలత,చీరాల మండల పార్టీ అధ్యక్షులు గంజి పురుషోత్తం,బాపట్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు జనార్ధన్,తెలుగుదేశం పార్టీ క్లస్టర్,బూత్, యూనిట్ ఇన్చార్జులు,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టేట్ క్రికెట్ టోర్నమెంట్‌కి పేరీర స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - చీరాల : పేరీర స్కూల్ విద్యార్థులు చదువుతో పాటు లోనే ఆటల్లో సైతం సత్తా చాటుతారని స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రసన్న అన్నారు. పేరీర ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు సుప్రసన్న తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుప్రసన్న మాట్లాడుతూ కడప పోలీస్ గ్రౌండ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కి చీరాల పేరీరా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు తేళ్ల పృథ్వీరాజ్,దుడ్డు బంగారిబాబు,పేర్లి సంతోష్,గంట అఖిల్ సన్నీ,దుడ్డు జాన్సన్‌ఎంపికయ్యారన్నారు. స్కూల్ పి.ఈ.టి శాంతి వరప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి,సీనియర్ స్టాఫ్ అరుణకుమారి, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ క్షతగాత్రుడు మృతి

విశాలాంధ్ర - మార్టూరు : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు పరిస్థితి విషమించి శుక్రవారం ఉదయం మృతి చెందాడు.ఏఎస్సై మహబూబ్ బాషా వివరాలు ఇలా ఉన్నాయి. యద్దనపూడి మండలం చింతపల్లిపాడు గ్రామానికి చెందిన పాలపర్తి బాలకృష్ణ (47) బొల్లాపల్లి టోల్గేట్ సమీపంలోని హోటల్లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు.గత బుధవారం ఈనెల 23వ తేదీ రాత్రి తన పనులు ముగించుకున్న బాలకృష్ణ హోటల్ దగ్గర నుండి టీవీఎస్ వాహనంపై స్వగ్రామం బయలుదేరాడు.కోలలపూడి క్రాస్ రోడ్ సమీపంలో బాలకృష్ణబైకును గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయింది.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలకృష్ణను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి అదే రోజు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు ఏఎస్సై మహబూబ్ బాషా తెలిపారు. మృతుని కుమారుడు రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. మృతుడు బాలకృష్ణకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

టపాసుల షాపులకు లైసెన్సులపై ఆర్డీవో సమీక్ష

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి ఆధ్వర్యంలో రానున్న దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రేపల్లె డివిజన్లోని అన్ని మండలాలలో మందుగుండు సామాగ్రిని విక్రయించుటకు నిర్వహించబోయే షాపులకు మంజూరు చేయు తాత్కాలిక లైసెన్సులుకు సంబంధించి మంజూరు చేయుటకు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.రామలక్ష్మి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు.ఈ సమావేశంలో రేపల్లె, వేమూరు,నియోజకవర్గాల పరిధిలోని మండల తహసీల్దార్లు,డిప్యూటీ తహసీల్దారులు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో అవకతవకలపై నివేదిక

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల పరిసర ప్రాంతాల్లోని పాఠశాలల్లో అవకతవకలపై నివేదికను జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణరావు ఉన్నతాధికారులకు సమర్పించారు.పేరాలలోని ఆంధ్రరత్న మునిసిపల్ ఉన్నత పాఠశాల,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,మండలంలోని ఈపురుపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్లో గుర్తించిన లోపాలపై షోకాజ్ నోటీసులు ఇచ్చారు.పాఠశాలలో బియ్యం నిల్వలో వ్యత్యాసాలు,విద్యార్థుల డ్రాప్ ఔట్స్పై పూర్తి సమాచారం నమోదు చేయక పోవడం,ఆరుబయట భోజనం వడ్డించడం, వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచకపోవడం,బాలికలకు శానిటరీ న్యాప్కిన్స్ అందుబాటులో లేకపోవడం తదితర లోపాలను గుర్తించారు.వాటిని వివరిస్తూ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించారు.

పెంచన్ పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రతి నెల లాగే నవంబరు ఒకటో తేదీన పెన్షన్ పంపిణీకి సిబ్బందిని సిద్ధం చేసినట్టు మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని ఒక ప్రకటనలో తెలిపారు.పంచాయతీలకు కాను 175 క్లస్టర్లుగా విభజించి 283 మందిని నియమించినట్లు ఆయన తెలిపారు.మొత్తం 16 పంచాయతీలకు 8 మంది ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. ఒక్కొక్కరికి 100 పెన్షన్లు మించకుండా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ నెలలో ఎక్కువ మంది ఉద్యోగులు బదిలీపై వెళ్లినప్పటికీ కొత్తగా వచ్చిన ఉద్యోగులతో ఎలాంటి అంతరాయం లేకుండా ఒకటో తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పూర్తిస్థాయిలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

హిందూ ధర్మం విశ్వజనీయం

విశాలాంధ్ర - నిజాంపట్నం : హిందూ ధర్మం విశ్వ జనీయం అని జిల్లా మహిళా సమన్వయ బాలవికాస్ ప్రముఖ్ యల్లాప్రగడ సీతాపతి అన్నారు.సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిజాంపట్నం, పిట్టలవాని పాలెం,కర్లపాలెం మండలాల కన్వీనర్ల ఒక రోజు శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని శుక్రవారం నిజాంపట్నంలో మండల కన్వీనర్ కాశేపల్లి గౌరీ శంకర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతిని కోరుకుంటున్నది హిందూ ధర్మం సనాతన మైనదని, భగవద్గీత ప్రపంచంలో అత్యుమైన గ్రంథం మానవాళికి మార్గదర్శి అని, రామాయణం మానవ నడవడికను తెలియజేసి కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుంది అని తెలిపారు.అలాంటి హిందూ ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత గ్రామ కన్వీనర్ల దేనని చెప్పారు. ప్రతి నెలా గ్రామ సమావేశాలు, సత్సంగము, పౌర్ణమి సామూహిక హారతులు వారం వారం భజన సంకీర్తనలు జరపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు,మహిళా కన్వీనర్ సుగుణాద్రిని, నిజాంపట్నం సబ్ డివిజన్ కన్వీనర్ మోపిదేవి శ్రీనివాసరావు,సహ కన్వీనర్ కొక్కిలిగడ్డ చంద్రబాబు,ధర్మ ప్రచారక్ అక్కల సుబ్బారెడ్డి ,మూడు మండలాల సమరసత సేవ ఫౌండేషన్ గ్రామ ధార్మిక సమితి కన్వీనర్లు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం

విశాలాంధ్ర - వేటపాలెం : అంతర్జాతీయ కళాకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ గజల్ గాయకుడు,పౌరాణిక నాటక స్రామ్రాట్ ,దర్జీ కళా మహోపాధ్యాయుడు షరీఫ్, చిన్న వయసు నుండే చిత్రకారుడుగా పరిణిత చెంది చీరాల నియోజకవర్గంలోనే అత్యంత నైపుణ్యత కలిగిన చిత్రకారుడుగా పేరుపొందిన గుడిమూటి శేఖర్ బాబును ఈ సందర్భంగా పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ కళలను ప్రోత్సహించడమనేది ఒక ఒక ఎత్తు అయితే,వారు కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు,ప్రేక్షకులకు కను విందు చేయుటకు కూడా 19వ శతాబ్దంలోనే వేటపాలెంలో రంగస్థలం ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా కళాకారులను ప్రోత్సహిస్తూ

కళాకారులకు సన్మానం

వారిని దేశంలోని నలుమూలల పర్యటించేదానికి లలిత కళా సమితి ఏర్పాటు చేసి ప్రోత్సాహము అందజేసినటువంటి గ్రామం మచ్చుకు పృథ్వీ సుబ్రహ్మణ్యం,డివి సుబ్బారావు, శ్రీరాములు లాంటి పౌరాణిక వేత్తలు ఉన్నత స్థితికి ఎదగడానికి ప్రోత్సహించినటువంటి ప్రాంతం, అదే విధంగా గ్రామ నడిబొడ్డులో కళాకారుల విగ్రహాలను నిలిపి భావితరాలకు తెలియజేసే దానికి వేటపాలెం గ్రామ ముఖ్య కూడలిలో వారి విగ్రహాలు ప్రతిష్టించారు ఆ నాటి యువత,పెద్దలు ఎస్.ఎం షరీఫ్ను, చిత్రకారుడుగా ఎదగడమే కాకుండా పట్టభద్రుల సంఘం ఫౌండర్ మెంబరు కూడా అయినటువంటి శేఖర్ బాబు సేవ చేయుటకు సహాయ సహకారాలు అందిస్తూ, కళాకారులకు పెన్షన్లు అందజేయుటకు కృషి చేసినటువంటి వ్యక్తి శేఖర్ బాబు అని అన్నారు.వేటపాలెంలో పలువురు దేశ భక్తుల చిత్రాలను చిత్రించి పలువురి ప్రశంసలు అందుకున్న వ్యక్తి మన శేఖర్ అని అన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు బుర్ర సాంబశివరావు మాట్లాడుతూ వేటపాలెం పట్టణ నవీకరణలో భాగంగా తొలగించిన కళాకారుల విగ్రహాలను తిరిగి వేట పాలెం నడిబొడ్డులో ప్రతిష్టించ వలసిన

అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్ సహాయ కార్యదర్శి నాగాంజ నేయులు ఉపాధ్యక్షులు బుర్ర సాంబశివరావు సభ్యులు మురళీకృష్ణ శరత్బాబు రావి మస్తాన్ రెడ్డి పూల శ్రీని వాసరావు నాయుడు ప్రతాపరెడ్డి, ము నీర్,వసంతరావు, అయినాల నర సింహరావు, సున్నా శివప్రసాద రావు,గోదవర్తి రామకృష్ణ, శ్రీమన్నారాయణ,శ్యామ్ పాల్గొన్నారు.

సీలింగ్ల్యాండ్ పేరుతో భూమాయజాలం

విశాలాంధ్ర - వేటపాలెం : రిజిస్ట్రేషన్ జరిగిన భూమిని కొందరు ప్రభుత్వ ఉద్యోగులు ఉద్దేశ్య పూర్వకంగా సీలింగ్ భూములుగా మార్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ హైకోర్టు లాయర్ బీవీ రాఘవయ్య చౌదరి అన్నారు.వేటపాలెం మండల పరిధిలోని రామాపురం గ్రాండ్ ఆర్యా త్రి స్టార్ హోటల్లో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం యాభై ఎకరాలు రిజిస్ట్రేషన్ భూమి కొనుగోలు చేసి ల్యాండ్ కన్వర్షన్ కి దరఖాస్తు చేస్తే 47ఎకరాలు కన్వర్షన్ చేసి మూడు ఎకరాలు శిలింగ్ ల్యాండ్గా అధికారులు చూపించారన్నారు.కొందరు ఉద్యోగులు భూమిపై సరైన అవగాహన లేకుండా భూమిపైకి వచ్చి సర్వే చెయ్యకుండా ఫిల్డ్ మ్యాప్

రూపొందించారనీ, దీని వలన తాము ఎక్కువ మోతాదులో ఆస్తి నష్టపోతామన్నారు.అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేసి న్యాయం చేయాలన్నారు.అనంతరం జేసి ప్రకార్ జైన్ విచారణ నిమిత్తం స్థలానికి చేరుకుని విచారించారు.పూర్తి స్థాయిలో రికార్డులు పరిశీలించి చట్టబద్ధంగా వ్యవహరిస్తామని ఆయన అన్నారు.

నేడు భూముల రీ-సర్వే పై గ్రామసభ

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని పల్లపట్లలో శనివారం భూముల రీ-సర్వే పై గ్రామ సభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ షాకీర్ పాషా తెలిపారు.శుక్రవారం ఆయన మా ట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన భూముల రీ-సర్వేలో సమస్యలు,అభ్యంతరాలు పరిష్కరిస్తామన్నారు.

CHANGE OF NAME

I, **KOMMANABOYINA ANJAMMA** (Old Name), W/o. **KOMMANABOYANA KRISHNAIAH**, Resident of Door No.3-34, Chinna Bazar, Kunkalamarru Village, Karamchedu Mandal, Bapatla District - 523168, Andhra Pradesh. I have changed my name as **KOMMANABOYANA ANJAMMA** (New Name) W/o. **KOMMANABOYANA KRISHNAIAH**. Hereafter my name is known as **KOMMANABOYANA ANJAMMA** (New Name) W/o. **KOMMANABOYANA KRISHNAIAH.**

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు డివిజనల్ మేనేజర్ హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ రీజినల్ ఆఫీస్ నెం. #16-15-986-2, 2nd Floor, AAVEE House, చిల్డ్రన్స్ పార్క్, మెయిన్‌రోడ్, కృష్ణ మందిరం, నెల్లూరు - 524003(AP), నెల్లూరు వారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా. బాపట్ల జిల్లా, మార్టురు సబ్ రిజిస్ట్రేషన్, మార్టురు(మం), మార్టురు గ్రామ పంచాయితీ లోని మార్టురు గ్రామ సర్వే నెం. 643-B1, 643-B2లో 1820.4 చదరపు గజాలు లేక 0.37.3/4 సెంట్లు ఖాళీ స్తలమునకు యజమాని అయిన పచ్చల పద్మావతి అను వారు మందపాటి అంజయ్య వారికి లీజు అగ్రిమెంట్ చేయగా సదరు మందపాటి అంజయ్య అను వారు హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారికి పెట్రోల్ బంకు వ్యాపార నిమిత్తం 20 సం॥లు లీజుకు ఇచ్చుటకు అంగీకారం తెలిపినారు. కావున సదరు స్తలమును హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారికి లీజుకు ఇచ్చుటకు ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజులలోపు హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ నెల్లూరు వారికి వ్రాత పూర్వకముగా ఆక్షేపనలు తెలియజేయవలసినది లేనియెడల తదుపరి వచ్చు ఆక్షేపనలను పరిగనలోనికి తీసుకొనబడవని ఇందు మూలముగా తెలియజేయుదమైనది.

షెడ్యూలు:బాపట్ల జిల్లా, మార్టురు(మం),బాపట్ల రి.డి., మార్టురు సబ్.డి. ఇలాకా, మార్టురు గ్రామ పంచాయితీ, మార్టురు గ్రామ సర్వే నెం.643-B1రు య.1-07ట్లు, య.1-00ట్లున్నూ, డిటో మార్టురు గ్రామ సర్వే నెం. 643-B2రు య.0-31ట్లున్నూ, రెండు నెంబర్లు కలసిన ఏకప్రదేశ విస్తీర్ణం య.1-31ట్లు మింజుమలె అద్దెకు ఇచ్చిన య.0-37.3/4ట్లు భూమికి హద్దులు. **తూర్పు:** పచ్చల పద్మావతి గారి ఆస్తి హద్దున 39 మీటర్లు(అ.128. అం.7లు),**దక్షిణం:** పచ్చల పద్మావతి గారి ఆస్తి హద్దున 39 మీటర్లు (అ.128. అం.7లు), **పడమర:** ఎస్.హెచ్ 16 సర్వీస్‌రోడ్డు హద్దున 39మీటర్లు(అ.128. అం.7), **ఉత్తరం:**కణదం వెంకటేశ్వర్లు వగైరాలు ఇతరులకు విక్రయించిన స్తలం హద్దున 39మీటర్లు (అ.128. అం.7లు).

ఇట్లు
నందిగల ప్రసాద రెడ్డి, అడ్వకేట్,
గుంటూరు. సెల్: 9848234919

ఎమ్మెల్సీ ఓటరు నమోదు,సలహా కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండల కేంద్రమైన పిట్టలవానిపాలెంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు,సలహా కేంద్రంను ఏర్పాటు చేసినట్లు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి తెలిపారు.బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల ప్రకారం మండల కేంద్రమైన పిట్టలవానిపాలెంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి గుంటూరు-కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు,సలహా కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించి అన్ని రంగాలలో యువతకు ప్రాధాన్యత కల్పించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని చెప్పారు.అందుకు అయన ఓటు నమోదు, సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు అని చెప్పారు.రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 2021 నవంబర్ 1వ తేదీకి ముందుగా డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు అందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని చెప్పారు. అందుకు సంబంధించిన ఫారం-18 ఈ సలహా కేంద్రం వద్ద అందుబాటులో ఉంటుందని,ఈ ఫారంని పూర్తి చేసి అవసరమైన డాక్యుమెంట్స్‌ను జతపరిచి ఇక్కడే సమర్పించవచ్చు అని చెప్పారు. ఈ అవకాశాన్ని పట్టబద్ధులందరూ ఉపయోగించుకొని తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునే విధంగా కృషి చేయాలని,మరి ముఖ్యంగా రేపటి నుంచి ప్రారంభమయ్యే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో నమోదు చేసుకునే విధంగా అందరం కలిసి పనిచేద్దామని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, మండల పార్టీ కార్యాలయ సిబ్బంది యన్.గోపి,పట్టభద్రులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తలకు అండ

టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తలకు అండ అని ఒక ధైర్యం, ఒక భరోసా మన పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఆ భరోసా ఉంటుంది దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలోల్లోని ప్రసంగించారు. డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు 40 సంవత్సరాల క్రితం తెలుగు వారి ఆత్మగౌరవం కాపాడేందుకు దేశ విదేశాలలో తెలుగువారికి సముచిత స్థానం కలుగజేసిన వ్యక్తి. ఆరు నెలల కాలంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి రాగలిగిన ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అన్ని వర్గాల ప్రజల కలయికగా ప్రజల పార్టీగా తెలుగుదేశం ప్రజల గుండెల్లో గూడు కట్టుకుంది ఆనాడు అన్న ఎన్టీఆర్ కూడు, గుడ్డ ప్రతి పేదవానికి లభించాలన్న సంకల్పంతో విప్లవాత్మకమైన అనేక పథకాలను తీసుకువచ్చిన మహనీయుడు అన్న ఎన్టీఆర్. రూపాయి కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా ఇల్లు, మహిళలకు ఆస్తిలో సగం హక్కు ఇలా బీసీల పార్టీగా పేదల పార్టీగా తెలుగుదేశం ప్రజల గుండెల్లో గూడు కట్టుకుంది. ఎన్టీఆర్ తరువాత మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు పార్టీని ముందుకు తీసుకు వెళుతూ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నాము. ఇప్పటికి 70 లక్షల సభ్యత్వంతో తెలుగుదేశం పార్టీ ఏ దేశంలో లేని విధంగా ప్రాంతీయ పార్టీ బలంగా క్యాడర్ పార్టీగా కార్యకర్తల పార్టీగా బలమైన పార్టీగా ఎదిగింది. ఈనెల 26న తిరిగి సభ్యత్వానికి శ్రీకారం చుట్టడం ఒక శుభ పరిణామన్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి సభ్యత్వ నమోదు, పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. గత ఐదేళ్ల పాలన ప్రజా వ్యతిరేకంగా సాగిందన్నారు. అందుకనే ప్రజలు ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేశారని.. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. కూటమి నేతలు నిర్లక్ష్యం వహించకుండా నిత్యం ప్రజల మధ్యకు వెళుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా ప్రతి క్రియాశీలక సభ్యుడికి ప్రమాద బీమాను వర్తింపజేయనున్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

దర్శి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చవలం సీతారామయ్య : 2,00,000, పోకూరి నాగ పావని 35,538, భేతంశెట్టి శివ : 30,786 మొత్తం : 2,66,324 చెక్కులను చెక్కులను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నారపుశెట్టి పాపారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. నరపుశెట్టు పాపారావు, పిచయ్య మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యా వికాసమే లక్ష్యంగా దీక్షారంభ్

- డాక్టర్ కె.శారద జయలక్ష్మి దేవి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కళాశాలకు కొత్తగా అడుగు పెడుతున్న మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు కాలేజీ వాతావరణం పట్ల అవగాహన కల్పించడం,పరిసరాలను,సాటి విద్యార్థులను అధ్యాపకులను పరిచయం చేయటం జరుగుతుందని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ కె.శారద జయలక్ష్మి దేవి పేర్కొన్నారు. విద్యార్థులలో బెరుకుతనాన్ని పోగొట్టి వారు దీక్షా దక్షతలతో విద్యాభ్యాసాన్ని కొనసాగించడం లక్ష్యంగా,యు.జి.సి నిర్దేశించిన దీక్షారంభ్ గైడ్ లైన్లను అనుసరిస్తూన్నారు.బాపట్ల వ్యవసాయ కళాశాలలో దీక్షారంభ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ విశ్వవిద్యాలయ విధివిధానాలు క్రమశిక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంద న్నారు. వక్తృత్వము, వ్యాసరచన,క్రీడలు,వివిధ సాంస్కృతిక పోటీలను నిర్వహించి చివరి రోజు అనగా నవంబర్ 2వ తేదీన వారికి బహుమతి ప్రదానం చేయబడుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ సి. హెచ్ శ్రీనివాసరావు,విశ్వవిద్యాలయ అధికారులు,కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.సర్దార్ బేగ్, వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. స్మిత్,ఎన్.సి.సి,ఎన్.ఎస్.ఎస్ అధికారులు,వివిధ విభాగాల అధిపతులు,బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు సీఎస్‌పురం హైస్కూల్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాస్థాయిలో నెట్‌బాల్ మరియు త్రో బాల్ పోటీలు జిల్లాలోని శింగరాయకొండలో జరిగిన జిల్లాస్థాయి ఆటల పోటీల్లో అత్యంత ప్రతిభ కనపరిచి సీఎస్‌పురం జడ్‌పిహెచ్‌స్కూల్‌కు చెందిన విద్యార్థులు నెట్‌బాల్ పోటీలకు ఎంపికైన విష్ణు, హరి, త్రో బాల్‌లో గౌతం, దీపక్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయిలో శింగరాయ కొండలో జరిగిన పోటీలలో ప్రతిభను పరపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సీఎస్‌పురం జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులను హెచ్ఎం ఖాదరున్నీ సాబేగం, ఎంఈఓ కె ప్రసాదరావు, ఎంఈఓ2 రాజాల కొండారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

రౌడీ షీటర్లపై నిఘా: సీఐ

విశాలాంధ్ర-దర్శి : దర్శి సర్కిల్ పరిధిలో రౌడీ షీటర్లపై పూర్తి స్థాయిలో నిఘా ఉంచామని,ఏదైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వై. రామారావు తెలిపారు. దర్శి , ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో గతంలో పేకాట ఆడిన వారిని మరియు పేకాట ఆడించిన వారిని గుర్తించటం జరిగింది. వారి కదలికలపై నిఘా ఉంచటం జరిగింది. ప్రవర్తనలో మార్పు రాకపోతే వారి పై కూడా కఠిన చర్యలు తీసుకొనబడుదుతుందని సిఐ తెలిపారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలో తాళ్లూరు, తూర్పుగంగవరం పంచాయితీలలో ముమ్మరంగా పారిశుధ్య, ఫాగింగ్ నిర్వహణ జరుగుతున్నాయి. తాళ్లూరులో బ్లీచింగ్ పౌండర్, తూర్పుగంగవరంలో ఫాగింగ్ నిర్వహణను ఎంపీడీఓ సుందర రామయ్య పరిశీలించారు. గ్రామకార్యదర్శులు రమణా రెడ్డి, అజయ్ కీర్తిలు పాల్గొన్నారు.

పంట నమోదు రసీదు అందజేత

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేంపాడు గ్రామంలో రైతులకు పంట నమోదు పత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సాగు చేసిన రైతులు ఈ క్రాఫ్ ద్వారా పంట నమోదు చేసుకోవాలన్నారు. వరి పంటకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించే గడువు31-12-2024 లోపు, సెనగ, మినుము ,ఎండుమిర్చి, మొక్కజొన్న, జొన్న, పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించే గడువు15-12-2024 లోపు చేసుకోవాలన్నారు. వీ ఏ ఏ శోభారాణి, బాల వెంకయ్య, ఎంపీఈవో పి దయాసాగర్, రైతులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌లు అప్పగింత

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముగ్గురు సెల్ వినియోగదారులు పోగొట్టుకున్న సెల్లులను శుక్రవారం ఎస్సై వై నాగరాజు తిరిగి బాధితులకు సెల్లులు అప్పగించారు. ఉల్లగల్లు గ్రామానికి చెందిన దార్ల రమేష్, సింగన పాలెం గ్రామానికి చెందిన జి అశోక్, చింతలపూడి గ్రామానికి చెందిన దాసరి జోసఫ్ తమ సెల్ ఫోన్లను పోగొట్టుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితులకు సమాచారం చేరవేసి స్థానిక పోలీస్ స్టేషన్లో వారి ముగ్గురికి సెల్ ఫోన్ లను అప్పగించారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్ వినియోగదారులు ఎస్ఐ వై నాగరాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎరువుల షాపులపై విజిలెన్స్ దాడులు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : అధిక ధరలకు ఎరువులు, పురుగు మందులు అమ్ముతున్నట్లు ఒంగోలు విజిలెన్స్ అధికారులకు సమాచారం రావడంతో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు పుల్లలచెరువు మండలంలో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. అధిక ధరలకు విక్రయిస్తున్న పలు షాపులను నిలుపుదల చేశారు. పుల్లలచెరువులోని శ్రీరామ ట్రేడర్స్, శ్రీ వేణుగోపాల్ ట్రేడర్స్, శ్రీ విజయ లక్ష్మీ ట్రేడర్స్‌లను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయగా యూరియాను అధిక ధరకు విక్రయిస్తున్నట్లు నిర్ధారించారు.ఎరువులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రవిబాబు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో ఎరువుల షాపు నిర్వాహకులు రైతులను మోసం చేస్తున్నార్నారు. విజిలెన్స్ సీఐ రవిబాబు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించామని తెలిపారు. పుల్లల చెరువు మండలంలో ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తు న్నారని పలు షాపుల పేర్లతో సహా ఫిర్యాదులు వచ్చాయని, అటువంటి షాపులను తనిఖీ చేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అధికారులు డీసీటీఓ పి రామారావు, హెడ్ కానిస్టేబుల్ పీ రవికుమార్, పుల్లలచెరువు వ్యవసాయాధికారి నిర్మల దేవీ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు వాసవి విద్యానికేతన్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక మార్కాపురంలోని వాసవి విద్యానికేతన్ విద్యార్థిని సీహెచ్ హేమలత చీరాలలో జరిగినటువంటి ఎస్‌జిఎఫ్ఐ వారు నిర్వహించిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్, అండర్-14 విభాగం నుంచి తన ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ కె రంగయ్య, ఏఓ కె రంజిత్‌కుమార్‌లు 8వ తరగతి చదువుతున్న సీహెచ్ హేమలతను రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని ఆశీర్వదిస్తూ దుశ్శాలువా ,మెడల్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ హేమలత మరియు పాల్గొన్న మిగితా విద్యార్థినిలు హర్షిణిసాయి, దివ్య, వర్షితలను ప్రోత్సహించి రాష్ట్రస్థాయికి తీసుకెళ్లిన పీఈటీలు ఆర్ ఆంజనేయులు లాజర్‌లను కొనియాడారు.

నేటి నుంచి టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నేడు శనివారం 2024 అక్టోబర్ 26 నుంచి జరుగుతుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సభ్యత్వం రుసుము ఎప్పటిలాగే 100 రూపాయలు మాత్రమే,సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఇన్సూరెన్స్ రూ.2 లక్షలు నుండి రూ.5 లక్షలకు పెంపు... సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే మట్టి ఖర్చులకు తక్షణమే రూ.10,000వేల రూపాయలు అందజేస్తున్నారని మండల పార్టీ అన్నారు.

రోల్ ఆఫ్ యూత్ ఇన్ ప్రివెన్షన్ ఆఫ్ సైబర్ క్రైమ్

విశాలాంధ్ర-చీమకుర్తి : మూడవ రోజు చీమకుర్తి లోని కొన్ని స్కూలు లో రోల్ ఆఫ్ యూత్ ఇన్ ప్రివెన్షన్ ఆఫ్ సైబర్ క్రైమ్ గురించి ఎక్సమ్ నిర్వహించటం జరిగింది. శుక్రవారం స్కూలు పిల్లలతో ఓపెన్ హౌస్ ప్రో గ్రామ్ స్టేషన్ లో పెట్టి పిల్లలకి స్టేషన్ ఫంక్షన్నింగ్ గురించి తెలియచేయడం జరిగిందని సిఐ.ఎం. సుబ్బారావు తెలియజేయడం జరిగింది.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని చిన్న ఓబినేనిపల్లి గ్రామంలో బెల్ట్ షాప్ పై ఎస్సై రవీంద్రారెడ్డి తన సిబ్బందితో కలిసి శుక్రవారం దాడి చేశారు. ఈ సందర్భంగా 35 క్వార్టర్ మద్యం సీసాలను సీజ్ చేసి, బెల్ట్ షాప్ నిర్వాహకున్ని అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పురుగు మందులు షాపుల తనిఖీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని పురుగు మందుల దుకాణాలను శుక్రవారం తనిఖీ బృందం అధికారి బాలాజీ నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు,దర్శి వారు మరియు మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పురుగు మందుల దుకాణాలను తనిఖీ చారు. ఈ తనిఖీ లో దుకాణల రిజిస్టర్స్, బిల్ బుక్స్,ధరల పట్టిక లను పరిశీలించి, అనుమతి ఉన్న కంపెనీ పురుగు మందుల నే రైతులను విక్రవించాలని, తప్పనిసరిగా రైతులకు బిల్లులు ఇవ్వాలని, అనుమతి లేని పురుగు మందులను రైతులకు అమ్మినట్లయితే చట్ట పరమైన చెర్యలు తీసుకుంటామని దుకాణదారులకు హెచ్చరించారు.అలాగే ఎప్పటికప్పుడు రిజిస్టర్స్ రాయాలని తెలిపారు.

ఉత్పత్తులు స్టాల్స్ ప్రదర్శన

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణ మెప్మా అర్బన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని నెహ్రూ విగ్రహం సెంటర్లో మహిళా స్వయం సహాయక గ్రూపుల ఆధ్వర్యంలో తయారుచేసిన పలు రకాల ఉత్పత్తులు గృహోపకరణాలు,పిండి పదార్థాలు,స్వీట్లు,చక్రాలు,చెక్కలు,ఒప్పుకుండలు,జనపనారతో తయారుచేసిన సంచులు,గృహోపకరణాలు వస్తువులు ప్రజలకు విశేషంగా ఆకట్టుకున్నాయి. సుమారు 30 స్టాల్స్‌ను మెప్మా అర్బన్ మార్కెట్ పరిధిలోని స్వయం సహాయక మహిళా సంఘాలు ఏర్పాటు చేశారు.మున్సిపల్ చైర్మన్ కట్టమంగ సుబ్బారావు,కమీషనర్ సాంబశివరావు,స్టాల్స్‌ను సందర్శించారు.మెప్మా రేపల్లె సిటీ మిషన్ మేనేజర్ సిహెచ్ అరుణకుమారి,కమ్యూనిటీ ఆర్గనైజర్ సిహెచ్ సుగుణ,పర్యవేక్షణలో స్టాల్స్ ప్రదర్శన ఏర్పాటు చేశారు.

ఎల్ఐసి ఏజెంట్లకు కమిషన్ పెంచి,జీఎస్టీ ఎత్తివేయాలి

విశాలాంధ్ర - రేపల్లె : మచిలీపట్నం ఎల్ఐసి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఎల్ఐసి ఏజెంట్లకు కమిషన్ పెంచాలని,జీఎస్టీ ఎత్తివేయాలని, పాలసీదారులకు మెరుగైన సేవలు అందించాలని కోరుతూ రేపల్లె బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్లు శుక్రవారం బ్రాంచ్ కార్యాలయం వద్ద గేట్ మీట్ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏజెంట్లు నినాదాలు చేశారు. సోమవారం పూర్తి డ్రైడేగా పాటించి ఏజెంట్లు అందరూ నిరసన తెలియ జేస్తామని ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షులు బసవరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డి.బసవరాజు, కార్యదర్శి ఎం.రాంబాబు, ట్రెజరర్ టిడిఎల్ ప్రసాద్,ఉపాధ్యక్షులు చిరంజీవి,జగన్నాధరావు, పద్మావతి, జాయింట్ సెక్రెటరీ ఉపేంద్ర,ఆర్గనైజర్ సెక్రెటరీ పీవీ సుబ్రహ్మణ్యం,డివిజన్ కార్యదర్శి గరికపాటి వెంకటేశ్వరరావు తదితర ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

కామ్రేడ్ బెజ్జం శ్రీనివాసరావుకు నివాళులు

విశాలాంధ్ర - రేపల్లె : పీడిత ప్రజల నాయకుడు కామ్రేడ్ బెజ్జం శ్రీనివాసరావు ఆరో వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయ సాధనకై పోరాడాలని ఏఐ కెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.గనిరాజు అన్నారు.పట్టణంలోని ఉప్పుడి కాలువ కట్టపై కామ్రేడ్ శ్రీనివాసరావు ఆరో వర్ధంతి నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గన్ని రాజు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు.కామ్రేడ్ శ్రీనివాసరావు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా జరిగిన భూ పోరాటాల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు.దళితులపై మహిళలపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాడని ఆయన అన్నారు.పీడిత ప్రజా నాయకుడిగా శ్రీనివాసరావు ఆశయాల సాధనకై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.పోతురాజు,నాయకులు సముద్రాలు గిరిజమ్మ,రాజేశ్వరరావు, చిన్నదుర్గ, దీపిక, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో సమస్యలు పరిష్కారం

ఎమ్మెల్యే ఏలూరి ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

విశాలాంధ్ర - మార్టూరు : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పర్చూరు ప్రజాదర్బార్‌ను నిర్వహించారు.ఉదయం 9 గంటలకే ప్రజలు పెద్ద ఎత్తున క్యాంపు కార్యాలయం చేరుకున్నారు.ప్రత్యేక కౌంటర్ల ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో మమేకమై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్వయంగా అర్జీలు స్వీకరించారు.పలు సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో ఆయా సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు.అక్కడికక్కడే కొన్ని సమస్యలను ఏలూరి పరిష్కరించారు. పలు సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రధానంగా రెవెన్యూ ,రహదారులు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు,మంచినీటి సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చొరవ చూపాలని అధికారులను సూచించారు.గత ఐదు ఏళ్ళు పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలు ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి వచ్చాయి.పెండింగ్ సమస్యలను పరిష్కరించ డంతో పాటు అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేసేలా అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి,ఆర్ డబ్ల్యు ఎస్,ట్రాన్స్‌కో,హార్టికల్చర్,అగ్రికల్చర్‌లోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో గత ఐదేళ్ళ అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కూటమి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.ప్రజలు ఎదుర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించి వంద రోజుల్లోనే ప్రజాభిమానాన్ని చురగొన్నమన్నారు.ప్రజల ఆకాంక్షలు కనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధి కోసం పాటుపడుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా ఆరు మండలాల తాసిల్దార్లు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,పీ ఆర్,ఆర్ అండ్ బి,ఆర్డబ్ల్యు ఎస్,ట్రాన్స్కో, డీఈలు,ఏఈలు అధికారులు పాల్గొన్నారు.

మాతృ మరణాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలి

- జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

విశాలాంధ్ర - బాపట్ల : మాతృ మరణాలను అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. మాతృ మరణాలపై సంబంధిత వైద్య,ఆరోగ్యశాఖ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో సమావేశం జరిగింది.బాపట్ల జిల్లాలో మాతృ మరణాలు అరికట్టడానికి అధికారులంతా సమన్వయంతో కృషి చేయాలన్నారు. గత మూడు నెలలుగా ఏడు మాతృ మరణాలు నమోదు కావడంపై క్షుణ్ణంగా ఆరా తీశారు.మరణాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.రక్తహీనత నివారణతోనే మాతృ మరణాలు పూర్తిస్థాయిలో అరికట్టవచ్చన్నారు.మహిళలు గర్భిణీలు కాగానే దస్త్రాలలో నమోదు చేయాలన్నారు.గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.గర్భిణులకు రక్తహీనత ఉంటే ముందుగానే గుర్తించి మెరుగైన వైద్యం అందించాలన్నారు.అలాంటి వారికి ప్రణాళికాబద్ధంగా ముందస్తుగానే పౌష్టికాహారాన్ని అందించాలన్నారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.

వైద్యం అందించడంలో లోపాలను సవరించుకోవాలని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మడి. సి.హెచ్.ఎస్ కో-ఆర్డినేటర్ శేషుబాబు,డాక్టర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఆధార్ ఉండాలి

- ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పాత నందాయపాలెం,దమ్మనవారిపాలెంలోని ఆధార్ కేంద్రాల్లో ఆధార్ కార్డు లేని యానాదులకి ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు అర్హత కలిగిన వారందరికీ ఆధార్ కార్డులు ఇప్పించారు.ముఖ్యంగా ఆధార్ లేని ఎస్టీ,యానాధులకు నాన్ అవైలబుల్, సర్టిఫికెట్ ద్వారా పుట్టినరోజు సర్టిఫికెట్,ఆధార్ కార్డులు ప్రతి ఒక్కరికి ముఖ్యం అని ప్రతి గవర్నమెంట్ పథకాలకు ఆధార్ అవసరం ఉందన్నారు. యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు టీడీపీ రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్,బీజేపీ మైనారిటీ మాజీ జిల్లా ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ నిర్మాణ పనులు వేగవంతం

విశాలాంధ్ర - రేపల్లె : రూ.25 కోట్లతో రేపల్లె రైల్వేస్టేషన్ అభివృద్ధి పనుల్లో భాగంగా స్టేషన్ నుండి రెండవ లైన్ పట్టాలపై విద్యుత్ లైన్లను శరవేగంగా రైల్వే ఇంజనీర్లు,ఎలక్ట్రీషియన్స్ నిర్మిస్తున్నారు.ఈ లైన్ పూర్తయితే తెనాలి నుండి రేపల్లెకి విద్యుత్తు ట్రైన్లు రేపల్లెకు చేరుకోవటానికి 25 నిమిషాల సమయం పడుతుంది.తెనాలి లైన్లు బిజీగా ఉన్నప్పుడు మరికొన్ని రైళ్లను రేపల్లెకు తరలించనున్నట్లు రైల్వే ఎలక్ట్రీషన్ ఇంజనీర్లు వెల్లడిస్తున్నారు.ఇది ఇలా ఉండగా సంవత్సరం కాలంగా రేపల్లె రైల్వే స్టేషన్ రైల్వే స్టేషన్ కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ రూ.25 కోట్ల నిధులు మంజూరు చేయడంతో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే రేపల్లె నుండి దూర ప్రాంతా లకు వెళ్లే ప్రయాణికులకు అందుబాటులో ఉండే విధంగా రేపల్లె రైల్వే స్టేషన్ నుండి మరికొన్ని రైళ్లను నడిపేందుకు దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లాలోని పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పోలీస్ సిబ్బందికి ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు అను అంశంపై వ్యాసరచన పోటీలను పోలీస్ అధికారులు నిర్వహించారు.ఈ పోటీలలో పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పోలీసులు అహర్నిశలు కృషిచేస్తారన్నారు.వ్యాసరచన పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేస్తామని తెలిపారు.

భక్తులకు వసతులు కల్పించాలి

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కార్తీ మాసం సందర్భంగా సూర్యలంక సముద్ర తీరానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు.కార్తీక మాసంలో పర్యాటకులకి ఏర్పాటు చేయాల్సిన కార్యక్రమాలపై ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు గురించి బాపట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక మాసంలో సూర్యలంక పర్యాటక ప్రాంతానికి వచ్చే భక్తులకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అధికారులు పాల్గొన్నారు.